## క్లుప్తంగా

### వైభవంగా బ్రహ్మోత్సవాలు

**కడ్తాల్:** మండల పరిధిలోని చరికొండ గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శుక్రవారం ఆలయంలో దేవత మూర్తులకు ప్రత్యేక అలంకరణ, మోహినిసేవ, విష్ణు సమస్రనామ అర్చనలు నిర్వహించారు. శనివారం స్వామి వారి కల్యాణ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు చక్రవర్తి శ్రీనివాసచార్యులు, పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజనం పరిశీలన

**యాచారం:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని యాచారం ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం ఏబీవీపీ బృందం పరిశీలించింది. విద్యార్థులతో కలిసి ఏబీవీపీ నాయకులు మధ్యాహ్న భోజనాన్ని చేశారు. మోనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, జగదీష్, శివ, వంశీ తదితరులు ఉన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**కడ్తాల్:** మండల పరిధిలోని గానుగుమార్లతండా గ్రామ పంచాయతీకి చెందిన బీక్యానాయక్‌కు, రాజేశ్‌కు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ బాధిత కుటుంబాలకు శుక్రవారం అందజేశారు. నాయకులు సింగిల్‌విండో డైరెక్టర్ సేవ్యానాయక్, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు నర్సింహ, ఉప సర్పంచ్ శారద, పాండునాయక్, టీక్‌లాల్, పాండు, కృష్ణ, శక్రు, శ్రీను ఉన్నారు.

**తలకొండపల్లిలో..**

**తలకొండపల్లి:** మండల పరిధిలోని జంగారెడ్డిపల్లికి చెందిన చెన్నకేశవులు రూ.48,000, యాదయ్యకు, రూ.1,16,000, సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. శుక్రవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కసిరెడ్డి.. బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిర్మల, నాయకులు శ్రీశైలంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### అసమర్థ పాలనను ఎండగడదాం: బూర



బీజేపీ నేతలతో మాజీ ఎంపీ బూర నర్సయ్య

**తుర్కయంజాల్:** బీఆర్ఎస్ పార్టీ అవినీతి, అసమర్థ పాలనను ప్రజల్లోకి ఎండగట్టాలనే ఉద్దేశ్యంతోనే బీజేపీ శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్‌లను ఏర్పాటు చేస్తుందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధి ఉమర్‌ఖాన్ గూడలో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కదారి శ్రీలత అనిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా గోసా–బీజేపీ భరోసా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. బీజేపీ నాయకులు దయానంద్ గౌడ్, కొత్త అశోక్ గౌడ్, బచ్చిగళ్ల రమేష్, కొండ్రు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

### స్వయం ఉపాధిపై దృష్టి సారించండి

**పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్**

**కడ్తాల్:** యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించాలని పీసీసీ అధ్యక్షుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సభవట్ రమేశ్ ఏర్పాటు చేసిన ల్యాండ్ సర్వే కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, సర్పంచ్‌లు రాములునాయక్,పాండునాయక్, నాయకులు లక్ష్మయ్య, బీచ్యానాయక్, హీరాసింగ్, రాంచందర్‌నాయక్, శ్రీను తదితరులు ఉన్నారు.

### కొనసాగుతున్న కంటివెలుగు

**ఆమనగల్లు:** ఆమనగల్లు మండలం పోలెపల్లి గ్రామంలో కంటివెలుగు కార్యక్రమం కొనసాగుతుంది. శుక్రవారం 48 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కర కంటి పరీక్షలు చేయించుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీటీసీ కుమార్, సర్పంచ్ బాల్‌రాం, ఉపసర్పంచ్ అంజన్‌రెడ్డి, సిబ్బంది పరిక్షిత్ నరేందర్, మంజులాదేవి, తిరుపతిరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

**316 మందికి కంటి పరీక్షలు**

**తలకొండపల్లి:** మండల పరిదిలోని చౌదర్‌పల్లి, పడకల్‌లో శుక్రవారం నిర్వహించిన కంటి వెలుగు శిబిరంలో 316 మందిదికి కంటి పరీక్షలు నిర్వహించారు. 18 సంవత్సరాలు పైబడిన వారికందరికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్లు కల్పన, స్నేహ, సైదమ్మ తెలిపారు. దృష్టి లోపాలున్నవారికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేశామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా వైద్యులు కోరారు. కార్యక్రమంలో వైద్యులు మల్లికార్జున్, హెచ్‌ఏ మల్లయ్య, రామచంద్రయ్య, నర్సింహ, రవికుమార్, శివకుమార్, నాగమల్లీశ్వరి ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనం ప్రశ్నార్థకమేనా?

**2018 నుంచి వాయిదా పడుతూ వస్తున్న మున్సిపల్ కార్యాలయ నిర్మాణం**

- రూ.7కోట్ల నిధులున్నా నిర్మాణానికి గ్రహణం
- కౌన్సిల్ సభ్యుల వర్గపోరు, స్థల వివాదంతో తరచూ వాయిదా




**అబ్దుల్లాపూర్‌మెట్:** పెద్దఅంబర్‌పేట మున్సిపల్ నూతన భవన నిర్మాణ పనులు ఒక అడుగు ముందుకు... రెండు అడుగులు వెనక్కి అన్నచందంగా కొనసాగుతున్నాయి. మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో సర్వేనంబర్ 123/1,2లోని రెండు ఎకరాల ప్రభుత్వ స్థలంలో రూ.7కోట్లతో నిర్మించతలపెట్టిన నూతన భవన నిర్మాణానికి కౌన్సిల్‌లోని ఓ వర్గం సభ్యులు వ్యతిరేకించినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే జోక్యంతో మెజార్టీ సభ్యుల అంగీకారం తెలిపిన విషయం తెలిసిందే. అయితే అన్నీ అనుకున్న విధంగా జరిగి ఉంటే డిసెంబర్ రెండవ వారంలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయాల్సి ఉండగా అదే సమయంలో ఇక్కడ పనిచేసిన కమిషనర్ రామాంజులరెడ్డి ఆకస్మిక బదిలీ... అటు తర్వాత కొత్తగా సత్యనారాయణరెడ్డి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించడంతో పాటు తాత్కాలికంగా శంకస్థాపన పనులు వాయిదాపడ్డాయి. అంతా సర్దుకుంది అనుకున్న సమయంలోనే ప్రస్తుత పాలకవర్గం ఏర్పాటై మూడేళ్లు పూర్తి అయినందున ఒప్పందం ప్రకారం ప్రస్తుత చైర్‌పర్సన్ చెవుల స్వప్న, వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణపై తప్పుకొని వేరే వారికి అవకాశం ఇవ్వాల్సి ఉండగా ఇవ్వడంలేదు. దీంతో వారిపై అవిశ్వాసం ప్రవేశపెట్టాలని కోరుతూ మెజార్టీ సభ్యులు పార్టీలకు అతీతంగా డీఆర్ఓ, స్థానిక కమిషనర్‌కు ఫిర్యాదులు చేయడం.. రెండు వర్గాలుగా మారి పక్షంరోజుల పాటు క్యాంపు రాజకీయాలకు శ్రీకారం చుట్టి తిరిగి వచ్చిన విషయం తెలిసిందే.

> **త్వరలో పనులు ప్రారంభిస్తాం**
>
> పురపాలక సంఘం నూతన భవన నిర్మాణానికి టెండర్లు కూడా పూర్తిచేశాం. గతంలో కొన్ని అనివార్య కారణాల వల్ల శంకుస్థాపన వాయిదా పడుతూ వస్తోంది. అన్ని పరిస్థితులు సర్దుకున్నాయనుకున్న సమయంలో మున్సిపల్ భవనాన్ని కేటాయించిన స్థలంపై ప్రైవేటు వ్యక్తులు తాజాగా కోర్టులో కేసు వేయడం వల్ల తాత్కాలికంగా వాయిదా పడింది. కేసు కొలిక్కి రాగానే త్వరలోనే శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తాం.
>
> – అశోక్‌కుమార్, డీఈఈ

**కౌన్సిల్ సభ్యుల తీరుపైనే అందరి దృష్టి**

కాగా తరచూ వాయిదా పడుతూ వస్తున్న మున్సిపల్ నూతన భవన నిర్మాణానికి ఇప్పుడు కౌన్సిల్ సభ్యులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే చర్చ పురప్రజల్లో మొదలైంది. అవిశ్వాస ఫిర్యాదుకు ముందు చాపకింద నీరులా విస్తరించిన వర్గపోరు ఫిర్యాదుల పర్వం తర్వాత కౌన్సిల్‌లోని రెండు వర్గాల మధ్య వర్గపోరు ఒక్కసారిగా బహిర్గతం అయిన సంగతి తెలిసిందే. దీంతో మున్సిపల్ భవన నిర్మాణం విషయంలో కౌన్సిల్ సభ్యులందరూ కలిసి ముందుకు వెళ్తారా..? లేక భవన నిర్మాణాన్ని ప్రశ్నార్థకంగానే వదిలేస్తారా..? అన్న సందేహాలు స్థానికుల్లో కలుగుతున్నాయి.

> **ఆదినుంచీ ఆటంకమే..**
>
> పెద్దఅంబర్‌పేట పంచాయతీగా ఉన్నప్పటి నుంచి నేడు మున్సిపల్ భవన నిర్మాణం వరకూ గత పదేళ్లుగా అన్నీ ఆటంకాలే ఎదురవుతున్నాయి. నగర పంచాయతీ ఏర్పాటు కాకముందు పంచాయతీగా కొనసాగుతున్న సమయంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అప్పటి హుడా చైర్మన్, ప్రస్తుత ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హుడా నిధుల నుంచి రూ.25లక్షల మంజూరు చేయగా స్థానికంగా అప్పటి పాలకవర్గం గడువు ముగింపుతో పాటు అటు తర్వాత ప్రత్యేకాధికారుల పాలన...నగర పంచాయతీ... పురపాలక సంఘంగా రూపుదిద్దుకుంది. దీంతో నాటి పంచాయతీ భవనం, నగర పంచాయతీ భవనం... ప్రస్తుత మున్సి పల్ భవనము నిర్మించాలని పరితపిస్తున్నా... రాజకీయ వైరాల కారణంగా తరచూ ఆటంకాలే ఎదురవుతుండటంతో పాటు వాయిదాలు పడుతూ వస్తోంది. పెద్దఅంబర్‌పేటలోని సర్వేనంబర్ 123/1,2లోని ప్రభుత్వ భూమిలో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించి చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టిన విషయం తెలిసిందే. అయితే 2 ఎకరాల విస్తీర్ణంలో రూ. 7కోట్లతో అధునాతన భవన నిర్మాణం చేపట్టేందుకు కౌన్సిల్ సభ్యులు తీర్మాణం చేసినప్పటికీ ఈ పాలకవర్గం పదవీకాలం ముగిసే మరో రెండేళ్లలోపు అయినా నూతన మున్సిపల్ భవనం నిర్మాణా నికి పూనుకుంటుందా లేదా అని ఎదురుచూడాల్సిందే.

# ఆడబిడ్డలకు కేసీఆర్ మేనమామ



మాట్లాడుతున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి



ప్రశాంత్‌కుమార్‌రెడ్డికి రాఖీ కడుతున్న మహిళ

- బీఆర్ఎస్ యువనేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి
- ఉప్పరిగూడలో పాదయాత్రకు ఆదరణ

**ఇబ్రహీంపట్నం రూరల్:** కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డలకు మేనమామగా నిలిచారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రగతి నివేదన పాదయాత్ర గురువారం రాత్రి ఇబ్రహీంపట్నం మండలంలోని ఉప్పరిగూడ గ్రామంలో కొనసాగింది. గ్రామంలో బీఆర్ఎస్ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ప్రశాంత్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. కొంతమంది నాయకులు కేవలం ఓట్ల కోసమే వచ్చి, ఓట్లు అయిపోగానే భయపడి గ్రామాల్లోకి రాకుండా తప్పించుకుంటారని తెలిపారు. కానీ మన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి నిరంతం ప్రజల కోసం ప్రజల్లో ఉంటారన్నారు. ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రయ్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు, డాక్టర్ సురేష్, ఎంపీటీసీ మంగ, నాగమణి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

**కాలునొప్పి ఎలా ఉంది బిడ్డా..**

నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న బీఆర్ఎస్ యువనేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి కాలుకు గాయం కావడంతో ఉప్పరిగూడలోని గుడారంలో విశ్రాంతి తీసుకున్నాడు. శుక్రవారం ఉదయం ఉప్పరిగూడ గుడారం వద్దకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేరుకున్నారు. బిడ్డా కాలు నొప్పి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అంత ఇబ్బందిగా ఉంటే తాత్కలికంగా రెండు రోజుల పాటు పాదయాత్ర వాయిదా వేయాలని కుమారుడు ప్రశాంత్‌రెడ్డిని కోరారు. ప్రజల ఆప్యాయత, అనురాగాల ముందు నా కాలు నొప్పి చిన్నదని, నాకోసం అడుగులో అడుగు వేస్తున్న కార్యకర్తల బలం ఉన్నంత వరకు నాకేమి కాదని.. పాదయాత్ర కొనసాగిస్తానని తండ్రి కిషన్‌రెడ్డికి బంటి తెలిపాడు.

**శేరిగూడకు చేరిన పాదయాత్ర..**

**ఇబ్రహీంపట్నం:** బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పాదయాత్ర శుక్రవారం సాయంత్రం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని శేరిగూడ గ్రామానికి చేరుకుంది. బంటి యూత్ ఫోర్స్ సభ్యులు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పాదయాత్రలో ఆయనతోపాటు నడిచారు. ఈ సందర్భంగా రాత్రి నిర్వహించిన సభకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మల్లేశ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సొమ్ము అవినీతిపై మాట్లాడండి

- సర్వసభ్య సమావేశంలో ప్రతిపక్ష పాలకవర్గం సభ్యుల పట్టు
- ఆరోపణలు, ప్రత్యారోపణల నడుమ అర్థంతరంగా ముగిసిన సమావేశం



సమావేశంలో సభ్యుల వాగ్వాదం

**మంచాల:** మంచాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వ సభ్య సమావేశం రసాభాసగా మారింది. రైతుల సొమ్ము అవినీతికి పాల్పడ్డారని చైర్మన్ పుల్లారెడ్డి, వైస్ చైర్మన్ యాదయ్యపై ప్రతిపక్ష పాలకవర్గ సభ్యులు ఒక్కసారిగా ఆందోళనకు దిగారు. ఇరువర్గాల వాదనలతో సమావేశం అట్టుడుకింది. చివరకు పోలీసులు జోక్యం చేసుకొని సర్దిచెప్పాల్సిన పరిస్థితి ఏర్పడింది. వివరాలు ఇలా ఉన్నాయి.. మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సీఈఓ చింతకింది శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభంకాగానే సహకార సంఘంలో జరిగిన అవినీతిపై మాట్లాడాలని ప్రతిపక్ష సభ్యులు పట్టు పట్టారు. వరిధాన్యం కొనుగోలు విషయంలో రూ.32.60లక్షలు, భవన నిర్మాణ విషయంలో రూ.9లక్షలు, స్టేషనరీ విషయంలో రూ.7.50లక్షలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అవినీతికి సంబంధించిన వివరాలను ఉన్నతస్థాయి అధికారులకు కూడా తెలియజేశాం అని చెప్పారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి రైతుల సొమ్ము అవినీతికి పాల్పడిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడమే గాకుండా అందుకు సబంధించిన డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. నిజాయతీగా రైతులకు సేవ చేయకుండా అవినీతికి పాల్పడటం ఎంత వరకు సమంజసమని నిలదీశారు. దీంతో ఒక్కసారిగా సమావేశం వేడెక్కింది. పోలీసులు జోక్యం చేసుకొని సభ నుంచి చైర్మన్, వైస్‌చైర్మన్‌ను పక్కకు తీసుకెళ్లారు. ఆరోపణల నడుమ సమావేశం అర్థాంతరంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో సభ్యులు హన్మంత్‌రెడ్డి, జెనిగె వెంకటేశ్, రమేష్, మణేమ్మ, వేణుగోపాల్, అరుణమ్మ, వింజమూరిరాంరెడ్డి, రైతులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి ముందుకు రండి



ఆలయ పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తదితరులు

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**మంచాల:** ప్రజలు ఆధ్యాత్మికతను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని హరిహార మహా క్షేత్రం దేవాలయం పునఃనిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఆలయ నిర్మాణం కోసం ప్రజలందరూ ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ నర్మద, జెడ్పీటీసీ సభ్యురాలు నిత్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు క్యామ మల్లేశ్, పీసీసీ అధికార ప్రతినిధి రాంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, పీఏసీయస్ చైర్మన్ పుల్లారెడ్డి, సర్పంచ్ జగన్‌రెడ్డి, ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.


**ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవంలో..**

**ఇబ్రహీంపట్నం:** దండుమైలారం గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి, మల్లన్నస్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కృపేష్, కర్మన్‌ఘాట్ హనుమాన్ టెంపుల్ చైర్మన్ ఈశ్వరమ్మయాదవ్, సర్పంచ్ మల్లీశ్వరి, నాయకులు పాల్గొన్నారు.

**త్వరలోనే రుణమాఫీ..**

**ఇబ్రహీంపట్నం రూరల్:** త్వరలోనే రూ.లక్షలోపు రుణమాఫీ అవుతుందని, ఇందు కోసం నిధులు సైతం విడుదల అవుతాయని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని ఉప్పరిగూడలో గల రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారులు రుపొందించిన క్యాలెండర్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెంకటరమణారెడ్డితో ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎంపీపీ కృపేష్, వైస్ ఎంపీపీ పతాప్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ అంజిరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు జంగయ్య, బుగ్గరా ములు, ఉప సర్పంచ్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



పూజల్లో పాల్గొన్న భక్తజనం, నేతలు

**తలకొండపల్లి:** మండలంలోని చెన్నారంలో నూతనంగా నిర్మించిన హన్‌మాన్ ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా ఆలయంలో వేడుకలు కొనసాగుతున్నాయి. ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి, సీతారామ లక్ష్మణులు, ఆంజనేయస్వామి, శివపార్వతులు, నందీశ్వరుడు, ధ్వజ స్తంభం, నాగుల స్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాలనుఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాసురెడ్డి, జెడ్పీటీసీ వెంకటేశు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసు యాదవ్, గోళీ శ్రీనివాసురెడ్డి, వైఎస్ఆర్ టీపీ కల్వకుర్తి నియోజవర్గ ఇన్‌చార్జ్ అర్జున్‌రెడ్డి, ఎంపీపీ నిర్మల హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. ప్రతి ఏడాది ఇలాగే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, ఉప సర్పంచ్ వరలక్ష్మి, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాసుయాదవ్, ఎంపీటీసీ వందన, నాయకులు , ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### సస్యరక్షణ చర్యలు చేపట్టాలి: ఏఓ

**ఆమనగల్లు:** వరిపంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టి అధిక దిగుబడులు పొందాలని ఆమనగల్లు మండల వ్యవసాయాధికారి అరుణ కుమారి సూచించారు. ఆమనగల్లు మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో రైతులు సాగుచేసిన వరి, మొక్కజొన్న, వేరుశనగ తదితర పంటలను శుక్రవారం ఆమె పరిశీలించారు. వరిచేలో కాండం తొలచు పురుగు ఆశించినట్లు గుర్తించామని దీని నివారణకు పటేరా గుళికలు ఎకరాకు ఆరు కిలోలు వేసుకోవాలని సూచించారు. రైతులు జంగయ్య, బక్కయ్య, మహేశ్, వెంకటేశ్, శాంతమ్మ, పెద్దమ్మ తదితరులు ఉన్నారు.

### నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

**అబ్దుల్లాపూర్‌మెట్:** తారమతిపేట విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు తారమతిపేట, సద్దుపల్లి, సీఎస్ఆర్, జేఎస్ గుప్తా ఫీడర్లలో గృహ, వ్యవసాయ, పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ విద్యారాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విని యోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

### మృతుల కుటుంబాలకు నేతల పరామర్శ

**ఆమనగల్లు:** మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో గుండెపోటుతో మృతిచెందిన వెంకటయ్య కుటుంబానికి అండగా ఉంటామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి చెప్పారు. విఠాయిపల్లిలో శుక్రవారం మృతుడు వెంకటయ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. స్థానిక నాయకులు వెంకట్‌రెడ్డి, పర్వతాలు, నితిన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శరణప్ప, హున్యానాయక్, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

**రూ.3వేలు సాయం అందజేత..**

**ఆమనగల్లు:** ఆమనగల్లు మండలం సింగంపల్లి గ్రామానికి చెందిన యాదయ్య శుక్రవారం మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యులు పరామర్శించారు. ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ సమకూర్చిన రూ.3 వేలు యాదయ్య కుటంబ సభ్యులకు అందించారు. నాయకులు నర్సింహ, సంతోష తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారులకు అక్షరాభ్యాసం

**కడ్తాల్:** మండల పరిధిలోని మైసిగండి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శబరి ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు అందుతున్న సేవలపై వివరించారు. అంగన్‌వాడీలో సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ మీనా, నాయకులు హీరాసింగ్, తుల్సీరాం, పత్యానాయక్, చందన్, యాద గిరి, ఆశ, అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.

**మాతాశిశు మరణాలు తగ్గించాలి..**

**తలకొండపల్లి:** మాతాశిశు మరణాలు తగ్గించాలని సర్పంచ్ కంచె హైమావతిరమేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకట్రావ్‌పేట్ అంగన్‌వాడీలో అంగన్‌వాడీ టీచర్ యమునా ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ యమున, ఆయా, ఆశ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# గ్రామకంఠం భూమిని కాపాడండి

**రోడ్డుపై బైఠాయించి ఇంజాపూర్ గ్రామస్తుల నిరసన**



రోడ్డుపై బైఠాయించిన ఇంజాపూర్ గ్రామస్తులు

**తుర్కయంజాల్:** పురపాలక సంఘం పరిధి ఇంజాపూర్ సర్వే నంబర్–7 లోని గ్రామకంఠం భూమిని కాపాడాలని కోరుతూ శుక్రవారం గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ భర్త గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్ ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. రెవెన్యూ అధికారులు సర్వే చేసి హద్దులను నిర్ణయిస్తే భూమిని కాపాడుతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నోముల కృష్ణాగౌడ్, మాజీ ఉపసర్పంచ్ బొక్క గోపాల్‌రెడ్డి, గ్రామస్తులు కమల్‌రెడ్డి, పిట్ట సుదర్శన్‌రెడ్డి, గోపాల్ రెడ్డి, నర్సింహాచారి, కృష్ణాచారి, కార్తీక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాలు చెల్లించాలి



పాదయాత్ర చేస్తున్న నేతలను సన్మానించిన గ్రామస్తులు

**సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్**

**ఇబ్రహీంపట్నం రూరల్:** గ్రామ పంచాయతీ సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి భూపాల్ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చాలని కోరుతూ గత కొద్ది రోజులుగా సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శుక్రవారం తులేకలాన్, కప్పపహాడ్, ఎల్మినేడు గ్రామాల్లో కొనసాగింది. పాదయాత్రలో పాల్గొన్న భూపాల్ మాట్లాడుతూ.. జీఓ 51ని రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దుచేయాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని కోరారు. కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు దళితబంధు పథకం అమలు చేయాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5.5 లక్షలు ఆర్థికసహాయం అందించాలని కోరారు .బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గ్యార పాండు, రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య, రాష్ట్ర కార్యదర్శి మహేశ్, వినోద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుధా కర్, సోమయ్య, వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ యాదయ్య, సీఐటీయూ కోశాధికారి కవిత, కిషన్, జగదీష్, దేవాదాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్‌రెడ్డికి నివాళి




నివాళి అర్పిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

**ఆమనగల్లు:** అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ న్యాయవాది సుభాష్ చంద్రబోస్‌రెడ్డికి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో సుభాష్‌చంద్రబోస్‌రెడ్డి చిత్రపటాన్ని ఉంచి న్యాయవాదులు నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణయ్య, ఆమనగల్లు బార్‌అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జగన్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, న్యాయవాదులు వెంకట్‌రెడ్డి, వెంకటరమణ, లక్ష్మీనారాయణ, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, జమీల్, అహ్మద్, శేఖర్, మల్లేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### వీధి కుక్కల నియంత్రణకు చర్యలు

**మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ**

**తుర్కయంజాల్:** వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ తెలిపారు. రాగన్నగూడలోని వార్డు కార్యాలయంలో శుక్రవారం పురపాలక జవాన్లు, ఆర్పీలతో వీధి కుక్కల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అత్యవసర సమావేశం నిర్వహించారు. గతంలో బ్లూక్రాస్ సంస్థతో ఎంఓయూ చేసుకుని మొదటి దశలో 660 కుక్కలకి జనన నియంత్రణ, యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. త్వరలో అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ కూడా అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. నిర్మానుష్య ప్రదేశాల్లో చిన్నారులను ఒంటరిగా పంపించవద్దన్నారు. మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు.ఆస్పత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, మేనేజర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### దొడ్లపహాడ్‌లో కిసాన్ సమ్మాన్ దివస్

**మాడ్గుల:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుంని రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు జక్కా రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దొడ్లపహాడ్ గ్రామంలో శుక్రవారం నమో కిసాన్ సమ్మాన్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ప్రవేశపెట్టి నాలుగు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించి కేంద్ర పథకాల ద్వారా రైతులకు జరుగుతున్న మేలు గురించి వివరించారు. రాష్ట్రంలో కేంద్రం నుంచి వచ్చే నిధులతోనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపయ్యగౌడ్, అంజయ్యయాదవ్, వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్, నర్సింహారెడ్డి, సుదర్శన్, వెకంటేశ్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, పెద్దయ్యయాదవ్ పాల్గొన్నారు.